నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 18-8-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 14 | పేజీలు: 4 | వెల: రూ.1/-

పారాలింపిక్ బృందంతో ప్రధాని మోదీ భేటీ

న్యూఢిల్లీ, ఆగష్టు 17:: ప్రధాని నరేంద్రమోదీ ఇవాళ భారత పారాలింపిక్ బృందంతో భేటీ అయ్యారు. జపాన్ రాజధాని టోక్యోలో ఈ నెల 24 నుంచి వచ్చే నెల 5 వరకు జరుగనున్న పారాలింపిక్స్‌లో పాల్గొనేందుకు భారత్ నుంచి 54 మంది సభ్యుల బృందం వెళ్తున్నది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ వారితో కలిసి మాట్లాడారు. కరోనా మహమ్మారి మీ కష్టాలను రెట్టింపు చేసింది.

అయినా మీరు మీ ఆటలను, సాధనను వదులుకోలేదు. అసలైన క్రీడాకారులకు ఉండాల్సిన లక్షణం ఇదే అని ప్రధాని వ్యాఖ్యానించారు.

పారాలింపిక్స్‌లో మీ విజయాలు, మీరు సాధించబోయే పతకాలు దేశానికి ఎంతో ముఖ్యం. కానీ ఈ నవ భారతదేశం పతకాలు సాధించుకు రావాలంటూ మీపై ఎప్పుడూ ఒత్తిడి చేయదు. ముందుగా మీరు మీ ప్రతిభను నూటికి నూరు శాతం ప్రదర్శించండి. పతకం వస్తుందా.. రాదా.. అనేది తర్వాత విషయం అని ప్రధాని ఆటగాళ్లకు సూచించారు. ఈ సందర్భంగా గుజరాత్‌కు చెందిన పారా-బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పారుల్ దల్‌సుఖ్‌భాయ్ పార్మర్‌తో ప్రధాని మాట్లాడారు.

మీకు మరో రెండేండ్లలో 50 ఏండ్ల వయసులో అడుగపెట్టబోతున్నారు. ఇప్పటిదాకా మీరు మీ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కోసం చాలా కష్టపడ్డారు. ఈ రాఖీ పండుగకు మీరు తప్పకుండా మీ సోదరుడికి బహుమతి ఇస్తారని (పారాలింపిక్స్‌లో పతకం సాధిస్తారని) అనుకుంటున్నా అని ప్రధాని దల్‌సుఖ్‌భాయ్ పార్మర్‌తో వ్యాఖ్యానించారు.

టీచర్ పోస్టులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ , ఆగష్టు 17:తెలంగాణలో టీచర్ పోస్టులపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణలో టీచర్ల హేతుబద్ధీకరణకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్జీటీ పోస్టులు ఎక్కువగా ఖాళీలు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ప్రతి స్కూల్‌లో కనీసం ఒక రెగ్యులర్ టీచర్ ఉండేలా నిబంధనలు రూపొందించింది. ఇక 0-19 మంది విద్యార్థులు ఉన్న స్కూళ్లలో ఎస్జీటీ పోస్టు ఉండనుంది.

ఇందుకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేయనుంది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. హేతుబద్ధీకరణ అంతరం ఖాళీలను బట్టి టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ కూడా విడుదలయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇప్పటికే త్వరలో టీచర్ పోస్టుల భర్తీ ఉండబోతుందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే నిరుద్యోగులు మాత్రం

ఏడేళ్లలో అగ్రగామిగా తెలంగాణ : మంత్రి కేటీఆర్

సంగారెడ్డి, ఆగష్టు 17:: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏడేళ్లలో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెర్వు మండలం రుద్రారంలోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో జరుగుతున్న 'కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ' ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన సమయంలో చాలా అనుమానా లుండేవన్నారు. రాష్ట్రం వచ్చిన ఏడేళ్లకాలంలో కేసీఆర్ నాయకత్వంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆఖరి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ ఏర్పడితే కరెంట్ ఉండదని అన్నారని.. సీఎం కేసీఆర్ ఆరు నెలల్లో కరెంటు సమస్యను పరిష్కరించారన్నారు. రాష్ట్రంలో

శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

రైతుబంధుతో ఆత్మహత్యలు తగ్గుముఖం

రైతుబంధు కోసం రెండు సీజన్లలో కలిపి 62లక్షల మంది రైతులకు రూ.15వేల కోట్ల సాయం అందిస్తున్నట్లు చెప్పారు. రైతుబంధు పథకం అమలు తర్వాత తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గాయన్నారు. ఏడేళ్లగా సవాళ్లను అధిగమించి పని చేస్తున్నామన్నారు. రైతుబంధు పథకం అమలు చేసిన సమయంలో అనుమానాలు వ్యక్తం చేశారని, ఇప్పుడు 11 రాష్ట్రాలు పథకం పేరు మార్చి అమలు చేస్తున్నాయన్నారు. గతంలో వ్యవసాయం వర్షాలు, బోర్లమీద ఆధాం పడి ఉండేదని.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంతో నీరు అందుతుందన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను కేంద్రం ప్రకటించిందని గుర్తు చేశారు.

24 గంటల నాణ్యమైన, అంతరాయం లేని కరెంటు అన్ని రంగాలకు అందిస్తున్నట్లు చెప్పారు. 2014లో రాష్ట్రంలో 7,780 మెగావాట్ల కరెంటు వాడకం ఉంటే.. ఇప్పుడు 16వేల మెగావాట్లకుపైగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని స్పష్టంచేశారు. 1998లో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికీ మంచినీరు అందేలా చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో 23శాతం అడువులు ఉంటే.. హరితహారంతో ఇప్పుడు 28శాతానికి పెరిగాయన్నారు.

దళితబంధు దేశానికే ఆదర్శం

తెలంగాణలో 17శాతం దళితులు ఉన్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యంలో దళితులు వివక్షకు గురవుతున్నారని, వారి జీవితాల్లో మార్పు రాలేదన్నారు. దళితబంధుతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దశలవారీగా దళితులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం లక్ష్యమని స్పష్టం చేశారు. దళిత కుటుంబాలకు లాభం చేకూర్చే వరకు సీఎం కేసీఆర్ వదలన్నారు. రాజకీయ నాయకత్వం సరిగా పని చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం కుదరదని, దేళ్లలో 2.23లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రాగా.. 15లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇప్పటి వరకు 1.39లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

కార్యకర్త నుంచి మంత్రిగా..

టీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి.. ప్రస్తుతం మంత్రి స్థాయికి ఎదిగినట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ తనను ఐఏఎస్ చేయాలనుకున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో కొనసాగిన తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని.. పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి నేడు మంత్రిగా పని చేస్తున్నానన్నారు.

అఫ్గాన్ టు భారత్.. సేఫ్ గా చేరుకున్న భారతీయులు

న్యూఢిల్లీ, ఆగష్టు 17:అఫ్గానిస్తాన్ లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించే భారత ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఆ దేశంలో ఉన్న భారత రాయబార కార్యాలయాన్ని మూసివేసి.. 120 మంది అధికారులను భారత్ కు తరలించారు. కాబూల్ నుంచి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కి చెందిన సీ -17 యుద్ధ విమానం గుజరాత్‌లోని? జామ్ నగర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో మొత్తం 120 మంది భారతీయ అధికారులను తీసుకొచ్చారు. వారిలో చాలా మంది అక్కడి భారత రాయబార కార్యాలయంలో పని చేసేవారు ఉన్నారు. సోమవారం సాయంత్రమే వారంతా కాబూల్ ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అమెరికా భద్రత సహకారంతో అఫ్గనిస్తాన్ లో భారత రాయబారి, ఇతర ఉద్యోగులు ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం విమానం బయలుదేరే వరకు వారికి భద్రత కల్పించారు. అక్కడి నుంచి వారు సేఫ్ గా భారత్ తీసుకొచ్చారు. కాబూల్ లోని ఎంబసీ ఉద్యోగులంతా సేఫ్ గా దేశానికి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మరోవైపు అఫ్గాన్.. తాలిబన్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయిన నేపథ్యంలో కొత్త కేటగిరీ వీసాలను కేంద్ర హోంశాఖ ప్రకటించింది. భారత్?కు రావాలనుకునే అఫ్గానీల దరఖాస్తులను వేగంగా పరిశీలించేందుకు ఎలక్ట్రానిక్? వీసా విధానాన్ని తీసుకొచ్చింది. 'ఇ-ఎమర్జెన్సీ ఎక్స్?-మిస్?? వీసా' పేరుతో దీన్ని ప్రకటించింది. అఫ్గాన్?లో ఆందోళనకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది.

భారత విదేశాంగ శాఖ ప్రత్యేక అఫ్గానిస్తాన్ సెల్ ఏర్పాటు చేసింది. దీని ద్వారా అఫ్గాన్ లో ఉన్నవారు భారత్ వచ్చేందుకు అన్ని రకాల సహాయం పొందే అవకాశం ఉంది. విదేశాంగ శాఖ ఓ మొబైల్ నంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. +919717785379 నెంబర్ తో పాటు ఓఐఉఈఖఠ్రీజూటఖఖఖనిటఖఖఖఖఖఖఠ్రీఇనీఖ మెయిల్ ఐడీ కూడా ఇచ్చింది. అఫ్గాన్ నుంచి సాయం కోరేవారు ఈ నంబర్ లేదా మెయిల్ ఐడీ ద్వారా అధికారులను సంప్రదించాలని కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.

అఫ్గానిస్తాన్ ను తాలిబన్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కాబూల్ లో వందలాది మంది తాలిబాన్లు సాయుధులైన పహారా కాస్తున్నారు. బయట పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అక్కడే ఉంటే ప్రాణాలు ఉంటాయో.. పోతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. మూర్ఖులైన తాలిబాన్లు ఎంబసీలోకి చొరబడితే అధికారుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. కాబూల్ ఎయిర్ పోర్టులో వందలాది మంది అఫ్గాన్లు విమానాలు ఎక్కేందుకు ఎదురుచూస్తున్నారు. రన్ వే పై జనాలుండగా.. ఫ్లైట్ ల్యాండింగ్, టేకాఫ్ అవడం కష్టం.

48 గంటల్లో ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు

హైదరాబాద్ , ఆగష్టు 17:రానున్న 48 గంటల్లో తెలుగు రాష్ట్రాల్లో జోరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీంతో రానున్న 48 గంటల్లో ఏపీ, తెలంగాణలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించారు. తెలంగాణలో జోరు వానలు, కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశము ందన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ల రాదని వాతావరణ అధికారులు సూచించారు.మరోవైపు అల్పపీడన ప్రభావంతో ఒడిశాలోనూ భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఒడిశాల్లోని 5 జిల్లాలలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కోరాపుట్, మల్కాన్‌గిరి, కియోంజర్, నబ్రంగ్‌పుర్, మయూర్‌భంజ్ జిల్లాలలో కుంభవృష్టి వానలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

భారత ఎంబసీపై తాలిబన్ల నిఘా.. అయినా సాహసోపేతంగా సిబ్బంది తరలింపు



న్యూఢిల్లీ: కాబూల్ భారతీయ ఎంబసీలో ఉన్న భారతీయ సిబ్బందిని ఖర్జాయ్ విమానాశ్రయానికి సురక్షితంగా తరలించేందుకు పెద్ద ఆపరేషనే చేపట్టారు. తాలిబన్ల (జఙీత్రీతిఎజీన) కనుసన్నల్లోంచి భారతీయ సిబ్బంది బయటపడిన తీరు నిజంగా సాహసోపేతమే. కాబూల్‌ను వశం చేసుకున్న తాలిబన్లు.. భారతీయ ఎంబసీపై ఓ కన్నేశారు. ఎంబసీలో ఉన్న భారతీయ సిబ్బందిపై నిఘా పెట్టి ఎటూ వెళ్లకుండా చేశారు. కానీ ఆ సిబ్బందిని తీసుకువచ్చేందుకు వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 విమానాలు కాబూల్‌కు ఆదివారం రాత్రే చేరుకున్నాయి. అయితే ఎంబసీలో ఉన్న సిబ్బందితో పాటు ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీసుల్ని .. ఎంబసీ నుంచి విమానాశ్రయానికి తరలించిన తీరు అసాధారణం. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బందిని విమానాశ్రయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఆ తరలింపుకు సంబంధించిన కొన్ని విషయాలు బయటపడ్డాయి.

ఆగస్టు 15వ తేదీ రాత్రి కాబూల్‌లో పరిస్థితి చేయిదాటిపోయింది. నగరమంతా అల్లకల్లోలంగా మారింది. ఆ గందరగోళంలో.. ఎంబసీలో ఉన్నవారిని విమానాశ్రయానికి తరలించడం పెను ప్రమాదమే. భారతీయ ఎంబసీపై ప్రత్యేకంగా నిఘా పెట్టిన తాలిబన్ల నుంచి తప్పించుకుని ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లడం అతి కష్టం. ఇక హై సెక్యూర్టీ ఉండే గ్రీన్ జోన్‌ను దాటి వెళ్లాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో దుర్భేద్యమే. సాధారణంగా భారత్‌కు వెళ్లే ఆఫ్ఘన్ల కోసం కాబూల్‌లో ఉన్న షాహిర్ వీసా ఏజెన్సీ వీసాలు జారీ చేస్తుంది. ఆ ఏజెన్సీని కూడా తాలిబన్ ఉగ్రవాదులు తనిఖీ చేసినట్లు తెలుస్తోంది.

వైమానిక దళానికి చెందిన తొలి విమానంలో సోమవారం 45 మంది భారతీయుల్ని తరలించారు. ఆ సమయంలో తాలిబన్లు ఎయిర్‌పోర్ట్ వద్ద భారతీయుల్ని అడ్డుకున్నారు. తాలిబన్ సెంట్రీలు మనవాళ్లను నిలువరించే ప్రయత్నం చేశారు. ఎంబసీ ఉద్యోగులకు చెందిన పర్సనల్ వస్తువుల్ని వాళ్లు లాగేసుకున్నారు. నిజానికి ఆ సమయంలో కాబూల్ విమానాశ్రయంలో చాలా భయానక పరిస్థితి నెలకొన్నది. విమానాలను ఎక్కేందుకు జనంగా భారీ సంఖ్యలో ఎయిర్‌పోర్ట్‌కు ఎగబడ్డారు. అలాంటి విపత్కర పరిస్థితుల్లో భారతీయ ట్రాన్స్‌పోర్ట్ విమానం కదిలిన తీరు నమ్మశక్యం కాదు. విమానాశ్రయ రోడ్డు మార్గాన్ని మూసివేయడంతో.. ఇక మిగితా ఎంబసీ సిబ్బందిని తరలించడం అత్యంత ఇబ్బందికరంగా మారింది. విమానాశ్రయం వద్ద వేల సంఖ్యలో జనం ఉండడం వల్ల ఆ ప్రక్రియకు విఘాతం ఏర్పడింది. కానీ సోమవారం రాత్రి ఆ పరిణామాలు స్వల్పంగా మారాయి. అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడిన తర్వాత పరిస్థితులు కుదుటపడినట్లు తెలుస్తోంది. ఆ ఫోన్ తర్వాత భారతీయ ఎంబసీ నుంచి సిబ్బందిని కాబూల్ విమానాశ్రయానికి తరలింపు సులువైంది. అంబాసిడర్ రుద్రేంద్ర టండన్‌తో కలిపి 120 మంది సిబ్బంది సీ-17 విమానంలో బయలుదేరారు. ఆ విమానం కాసేపటి క్రితం గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ల్యాండ్ అయ్యింది.

తాలిబన్లు చంపినా దేశం వదిలి వేళ్లను: మేయర్ జరీఫా

కాబూల్, ఆగష్టు 17:ఆఫ్ఘనిస్తాన్ లో తాలిబన్ల పాలన మొదలు కావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అఫ్ఘాన్ నుంచి పారిపోవడానికి ప్రజలు ప్రయత్నిస్తు ప్రణాలు కోల్పోతున్నారు. తాము శాంతియుతమైన అంతర్జాతీయ సంబంధాలు కోరుకుంటున్నామని చెబుతున్నప్పటికీ వారు ఎలాంటి పాలన ఎలా ఉంటుందో తమకి తెలుసని అక్కడి ప్రజలు వాపోతున్నారు. మహిళలు, చిన్నపిల్లలకు ఆ దేశంలో రక్షణ ఉండదు. 12 ఏళ్లు దాటిన మహిళలు ఎవరూ బయటకు రాకూడదు. చదువు పేరుతో స్కూళ్లకు వెళ్ళడం నిషేదం. వస్త్రధారణ విషయంలోకూడా తాలిబన్లు క్రూరంగా వ్యవహరిస్తారు. ఇక రాజకీయాల్లో మహిళలు ఉండటం అంటే అది ఏ మాత్రం కుదరని పని. ఆఫ్ఘనిస్తాన్ చరిత్రలో మొదటిసారి ఓ మహిళ మేయర్‌గా ఎంపికైంది. 27 ఏళ్ల జరీఫా గఫారీ మేదాన్ వార్దాక్ ప్రావిన్స్‌కు మేయగా 2018 లో ఎంపికయింది. అప్పటి నుంచి జరీఫా ప్రావిన్స్ అభివృద్ధికి కృషిచేస్తున్నది. గత పదిరోజుల వ్యవధిలోనే ఆఫ్ఘన్ చరిత్ర మొత్తం మారిపోవడంతో ప్రస్తుతం కాబూల్‌లోని తన నివాసానికే పరిమితం అయింది. ఆఫ్ఘన్‌లో తాలిబన్ల క్రూరపాలన మొదలైందని, మహిళలకు ఏ మాత్రం రక్షణ ఉండదని, తన లాంటివారి కోసం తాలిబన్లు తప్పకుండా వస్తారని, తాను భయపడి దేశం విడిచి పారిపోనని, తాలిబన్లు చంపినా తాను దేశం వదిలి వేళ్లేది లేదని తెగించి చెప్పేసింది జరీఫా.

రాష్ట్రాలు మారిస్తే ప్రవర్తన మారదు.. రాహుల్‌గాంధీపై నడ్డా విమర్శలు

న్యూఢిల్లీ, ఆగష్టు 17:కేరళలోని తన లోక్‌సభ నియోజకవర్గం వాయనాడ్‌లో రాహుల్‌గాంధీ పర్యటనపై బీజేపీ జాతీయాధ్యక్షుడు (ఃఏఖ జూతీవబతిటవనిబి) జేపీ నడ్డా విమర్శనాస్త్రాలు సంధించారు. రాహుల్‌గాంధీది రాజకీయ పర్యటన అని ఎద్దేవా చేశారు. కోజికోడ్‌లో కొత్తగా నిర్మించిన బీజేపీ జిల్లా కార్యాలయ బిల్డింగ్‌ను నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాహుల్ పర్యటనపై విమర్శలు గుప్పించారు.

కేరళలో రాహుల్‌గాంధీ రాజకీయ పర్యటన కొనసాగుతున్నది. ఆయన అమేథీలో ఓడిపోయి, వాయనాడ్‌కు పారిపోయాడు. రాష్ట్రాలు మార్చినంత మాత్రాన ఒక వ్యక్తి ప్రవర్తన, ఉద్దేశాలు, అంకితభావం మారవు అని నడ్డా ఎద్దేవా చేశారు. కేరళ గురించి మాట్లాడేటప్పుడు తనలో తీవ్ర వేదన, బాధ కలుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. గత మూడు నాలుగు దశాబ్దాలు కేరళలో ఉన్న రాజకీయ సంస్కృతి వల్ల అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఇప్పటికీ కేరళ అభివృద్ధికి నోచుకోవడం లేదని చెప్పారు.

నగరంలో కొనసాగుతున్న చిరుజల్లులు

హైదరాబాద్ , ఆగష్టు 17: నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షపు జల్లులు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో 5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంఘం(టీఎస్‌డీపీఎస్) తెలిపిన ప్రకారం.. సీతాఫల్‌మండీ, చర్లపల్లిలో సాయంత్రం 4 గంటల వరకు 8 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదు కాగా తార్నాకలో 5.5 ఎంఎం వర్షపాతం నమోదైంది.గడిచిన 24 గంటల్లో బండ్లగూడలో 18.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపారు. రానున్న కొన్ని రోజుల్లో పలు ప్రాంతాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంద ంది. నగరంలో మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు సాధారణ ఉష్ణోగ్రత 25.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఈ కాలంలో సాధారణంగా నమోదయ్యే ఉష్ణోగ్రత కంటే ఇది 3 డిగ్రీలు తక్కువ అని తెలిపింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో చిరుజల్లులు కొనసాగుతున్నాయి. దీని కారణంగా ట్రాఫిక్ కాస్త నెమ్మదించింది.

బాధిత మహిళలకు ప్రభుత్వం అండ.. దోషులపై కఠిన చర్యలు : సునీతా లక్ష్మారెడ్డి

హైదరాబాద్ , ఆగష్టు 17: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి అత్యాచారం ఘటనలో బాధిత మహిళలకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, దోషులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె గాంధీ ఆస్పత్రిని సందర్శించారు. అత్యాచార ఘటనపై సూపరింటెండెంట్‌తో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. బాధితురాలితో మాట్లాడితేనే ఏం జరిగిందో చెప్పగలమన్నారు. బాధితురాలితో ఇవాళే మాట్లాడనున్నట్లు తెలిపారు. పూర్తి విచారణ తర్వాతే వాస్తవాలు వెల్లడవుతాయని చెప్పారు.

మరో బాధితురాలు ఎక్కడ ఉందో ఇంకా గుర్తించలేదన్నారు. ఆస్పత్రి నుంచి రోగి సమాచారం ఇవ్వకుండా వెళ్లినట్లు తెలిపారు. అత్యాచార ఆరోపణలపై పోలీసుల దర్యాప్తు జరుగుతోందని మరోవైపు ఆస్పత్రి కూడా విచారణ జరుపుతోందన్నారు. ఆస్పత్రుల్లో మహిళా రోగుల భద్రతపైనా చర్చించనున్నట్లు సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు.

గాంధీ దవాఖానలో పేషేంటుకు సహకులుగా వచ్చిన ఇద్దరు మహిళలకు దవాఖాన సిబ్బంది ఒకరు మత్తుమందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడిన విషయం తెలిసిందే. బాధితులు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక వ్యక్తి (45) కిడ్ని పేషెంట్. అదే గ్రామానికి చెందిన గాంధీ దవాఖాన ల్యాబ్ టెక్నీషియన్ ఉమమహేశ్వర్‌రావు సహకారంతో ఈ నెల 4న గాంధీ దవాఖానలో చేరాడు.

పేషేంట్‌తో పాటు అతని భార్య (40) మరదలు (38), వారి అక్కకుమారుడు తోడుగా వచ్చారు. పేషేంట్‌ను ఈనెల 5న మరో వార్డుకు తరలించడంతో మహిళలు ఇద్దరు అడ్రస్ దొరకకపోవడంతో తికమక పడ్డారు. పెషెంట్‌ను చూపిస్తానని చెప్పిన ఉమమహేశ్వర్‌రావు తమను ఓ గదికి తీసుకువెళ్లి బందించి మత్తుమందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అమెరికా బలం విధ్వంసమే.. నిర్మాణం కాదు: చైనా

కాబూల్, ఆగష్టు 17: ఆఫ్ఘనిస్థాన్(ంటణఫ్ఫజీనితిబబిజీన)లో అమెరికా ఓ భయానకమైన గందరగోళాన్ని సృష్టించిందని విమర్శించింది చైనా. 20 ఏళ్ల పాటు ఆ దేశంలో తమ బలగాలను మోహరించి.. ఇప్పుడో పద్ధతి లేకుండా ఉపసంహరించడం వల్లే ఈ దుస్థితి నెలకొన్నదని చైనా స్పష్టం చేసింది. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా వెళ్లిపోగానే తాలిబన్లకు సహకరించడానికి చైనా ముందుకు వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఈ నిర్ణయంపై ఎన్ని విమర్శలు వచ్చినా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాత్రం దీనిని సమర్థించుకున్నారు. ఇంకా ఎన్ని తరాలను ఆఫ్ఘనిస్థాన్‌కు పంపించమంటారంటూ ఆయన ప్రశ్నించారు.

అయితే బైడెన్ నిర్ణయాన్ని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా తప్పుబట్టింది. మంగళవారం ఆ శాఖ అధికార ప్రతినిధి హువా చున్యింగ్ మాట్లాడుతూ.. ఆఫ్ఘన్ కుటుంబాల్లో అశాంతి నెలకొని, చెల్లాచెదురయ్యారని, ఓ భయానక గందరగోళానికి ఈ నిర్ణయం దారి తీసిందని విమర్శించారు. అమెరికా బలం, పాత్ర విధ్వంసమే కానీ నిర్మాణం కాదు అని హువా చాలా ఘాటుగా స్పందించారు. ఇప్పటికే తాలిబన్లతో ఓ స్నేహపూర్వక సంబంధానికి తాము సిద్ధంగా ఉన్నట్లు హువా స్పష్టంచేశారు.

శబరిమల ఆలయంలోకి వెళ్లేందుకు 9 ఏళ్ల బాలికకు అనుమతి

కేరళ, ఆగష్టు 17:శబరిమలలోని అయ్యప్ప ఆలయానికి తండ్రితో పాటు వెళ్లడానికి అనుమతి కోరుతూ ఒక 9 ఏళ్ల బాలిక కేరళ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆ బాలికను ఆలయంలోకి అనుమతించాలని ఆదేశించింది. ఈ కేసు విచారణ సందర్భంగా బాలిక తరపు న్యాయవాది వాదిస్తూ.. సదరు బాలిక 10 ఏళ్లు నిండేలోపు ఆలయం చూడాలని కోరుకుంటోందని చెప్పారు. ఈ అవకాశం పోతే ఆమె మళ్లీ ఆలయం చూడాలంటే మరో 40 ఏళ్ల వరకూ ఆమెకు అవకాశం దక్కదని వాదించారు.

ఈ వాదనలు విన్న కేరళ హైకోర్టు ఆగస్టు 23న సదరు బాలికను తండ్రితోపాటు ఆలయంలోకి అనుమతించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ నెలలో కూడా కోర్టు ఇలాంటి తీర్పే ఇచ్చింది. వ్యాక్సిన్ తీసుకున్న పెద్దలు పాల్గొనే అన్ని కార్యక్రమాల్లో పిల్లలను అనుమతించాలని అప్పట్లో చెప్పింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక తీర్మానం చేసింది. ప్రతి ఏడాది నిర్వహించే నిరవుతారి వేడుక కోసం అయ్యప్ప ఆలయ ద్వారాలు ఆగస్టు 15న తెరుచుకున్నాయి. కరోనా మహమ్మారిని దృష్టిలో పెట్టుకొని రోజుకు 15వేల మంది భక్తులను మాత్రమే ఆలయంలోకి అనుమతిస్తున్నారు. ఆ సంఖ్య పూర్తయిన వెంటనే ఆలయాన్ని మూసివేస్తున్నారు. ఆగస్టు 23 సాయంత్రం ఈ పూజలు పూర్తయిపోతాయి.

చరిత్రలో నేటినిజం



తాలిబన్ల ఉగ్ర చెరలో అఫ్ఘానిస్థాన్

సరిహద్దు గాంధీ, అహింసామూర్తి, మానవత్వానికే ప్రతీక అయిన 'ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్' కదలాడిన అఫ్ఘానిస్థాన్‌లో నేడు అరాచక, అమానవీయ, అనాగరిక, హింసాత్మక, కృ?ర మృగాళ్ల సాయుధ కవాతులు జరుగుతున్నాయి. తాలిబన్ల పేరుతో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని తరిమేసి, దేశ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీని దేశం వదలి పారిపోయేలా చేసిన, మూర్ఖ ఛాందస ముష్కరుల సాయుధ పాలనకు తెర లేచిన ఘోరమైన తాలిబన్ దురాక్రమణను చూసిన ప్రతి ప్రపంచ పౌరుడి హృదయం ద్రవిస్తోంది. అమెరికా నాయకత్వాన నాటో దేశాల సేనలు అఫ్ఘానిస్థాన్‌లో ప్రజాస్వామ్య పాలన జరిగేలా, తాలిబన్లను నిలువరిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పగలిగారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న సంచలన నిర్ణయంతో నాటో బలగాల ఉపసంహరణతో తానిబన్ల దురాక్రమణ మరోసారి మె?దలైంది. తాలిబన్ రాజకీయ అధిపతి ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్ నాయకత్వంలో కీలక నగరాలను అక్రమిస్తూ మెరుపు వేగంతో కదిలిన తాలిబన్ తండాలు దేశ రాజధానిని ఆక్రమించి హింసాత్మక పాలనకు స్వీకారం చుడుతున్నారు. తాలిబన్లు ఆక్రమించిన గాంధార భూమిలో సాధారణ పౌరులు భయకంపితులై, దేశ వదిలి వెళ్ళడానికి విమానాశ్రయం వైపుకు పరుగులు తీయడం, విమానం ఎక్కడంలో జరిగిన తొక్కిసలాటలో పలు ప్రాణాలు పోవడం, విమాన రెక్కలపై చేరిన పౌరులను దించే ప్రయత్నాలు చేయకుండా అమెరికా విమానం గాల్లోకి ఎగరడంతో నిండు ప్రాణాలు గాల్లోంచి కిందికి జారి చనిపోవడం చూస్తూ మానవీయ గుండెలు అవిసిపోయాయి. తాలిబన్ల ఈ దురాక్రమణను చైనా, పాకిస్థాన్‌లు ఆహ్వానించడం, సంతోషాన్ని వ్యక్తం చేయడం ఖండనీయం. అఫ్ఘాన్‌లో నేడు స్త్రీలకు రక్షణ లేదు, మహిళలు బయటకు రాకూడదు, బాలికలు విద్యకు దూరంగా ఉండాలంటూ, కనిపించిన మహిళల్ని మానభంగం కూడా చేసే దాకా పరిస్థితి చేజారింది. బైడెన్ ప్రభుత్వ ఆలోచనారాహిత్యం, పౌర సమాజ నిస్సహాయ స్థితి, అఫ్ఘాన్ సైనిక బలగాల అసమర్థతల నడుమ తాలిబన్లు ఎక్కువ శ్రమించకుండానే అఫ్ఘాన్‌ను చేజిక్కించుకొని, రాక్షస పాలనకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నారు.

తాలిబన్ అగ్ర నాయకత్వం:

హైబతుల్లా అఖుంజాదా :

ప్రస్తుతం తాలిబన్ల సుప్రీమ్ లీడర్‌గా హైబతుల్లా అఖుజ్జాదా పేరు వినిపిస్తున్నది. పూర్వ తాలిబన్ చీఫ్‌కు సమీపంగా పని చేసిన అనుభవం ఉన్న హైబతుల్లా నేడు అఫ్ఘాన్ పాలన పగ్గాలు పట్టవచ్చు. తాలిబన్ల ఆధ్యాత్మిక వేత్తగా పేరున్న హైబచుల్లా, 2016లో నాటి చీఫ్ యుయస్ డ్రోన్ పేళుదులో చనిపోయిన తరువాత, సుప్రీమ్ లీడర్‌గా ఎన్నికైనారు. అల్‌ఖైదా నేతల మద్దత్తు కలిగిన హైబతుల్లాను అఫ్ఘాన్ అధ్యక్షుడిగా ఎన్నుకున అవకాశం ఉందని వింటున్నాం.

అబ్దుల్ ఘనీ బరాదర్ :

తాలిబన్ రాజకీయ విభాగపు అధిపతిగా పని చేస్తున్న అబ్దుల్ ఘనీ బరాదర్ 2010లో అరెస్టు కావడం, పాకిస్థానీ జైలు పాలవడం, 3 ఏండ్ల క్రితమే పాక్ జైలు నుంచి యుయస్ చొరవతో విడుదల అయ్యారు. రాజకీయ విభాగాన్ని కదం తొక్కిస్తున్న బరాదర్‌కు తాలిబన్ల విశేష ఆదరణ మెండుగా ఉంది. 1968లో ఉరుజ్గాన్ ప్రాంతంలో జన్మించిన బరాదర్ 1980 దశాబ్దంలో రష్యాకు వ్యతిరేకంగా ముజాహిదీన్ల తరఫున పోరాడారు. అఫ్ఘాన్ ప్రజలకు సేవ చేయడానికే నేడు కాబుల్‌ను ఆక్రమించామని గత ఆదివారం వెల్లడించారు.

సిరాజుద్దీన్ హఖ్కానీ :

ఆంటీ-సోవియట్ జిహాదీ కమాండర్ జలాలుద్దీన్ హఖ్కానీ పుత్రుడైన సిరాజుద్దీన్ నేడు తాలిబన్ల డిప్యూటీ లీడర్‌గా పని చేస్తున్నారు. హఖ్కానీ నెట్‌వర్క్ సహాయంతో అఫ్ఘాన్, యుయస్ బలగాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రమాదకర సంస్థగా పేరుగాంచింది.

ముల్లా యాఖూబ్ :

తాలిబన్ వ్యవస్థాపకుడు ముల్లా ఓమర్ కుమారుడైన ముల్లా యాఖూబ్ అత్యంత ప్రభావిత మిలిటరీ కమీషన్‌కు నేతృత్వం వహిస్తున్నారు. తదుపరి తాలిబన్ ప్రభుత్వ పాలు చేపట్టడంలో యాఖూబ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నది.

రహ్‌బరీ షురా:

తాలిబన్ కీలక రాజకీయ నిర్ణయాలను తీసుకునే టాప్ కౌన్సిల్ ఆఫ్ లీడర్స్‌లో ముఖ్య సభ్యుడిగా రహ్‌బరీకి పేరుంది. హైబతుల్లా తీసుకునే ప్రతి నిర్ణయానికి పూర్వం రహ్‌బరీ సలహాలు తీసుకోవడం సాధారణమని అంటున్నారు. తాలిబన్ల వర్గంలో రాజకీయ, మిలిటరీ నిర్ణయాల్లో షురా ప్రమేయం అధికమని తెలుస్తున్నది.

అమెరికా నేతృత్వంలోని నాటో వ్యూహాత్మకత లోపించిన బలగాల ఉపసంహరణ ఫలితంగా గాల్లో దీపాలైన అఫ్ఘాన్ పౌర సమాజ భద్రత, శాంతియుత జీవనం తొందరగా గాడిలో పడాలని, తాలిబన్లకు సద్బుద్ధి కలగాలని ఆశిద్దాం. ఇస్లాం పేరుతో రాచరిక పాలనకు స్వీకారం చుట్టిన యెడల అంతర్జాతీయ సమాజం మరోసారి ఏకమై తాలిబన్ల తాటా తీయడం తప్పదని నిపుణులు అంటున్నారు. తుపాకితో స్వరాజ్యం సాధ్యపడదని, ప్రేమతోనే విశ్వమానవాళిని జయించవచ్చని తాలిబన్లకు సత్వరమే జ్ఞానోదయం కలగాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

న్యూస్‌ఆన్‌ఎయిర్ రేడియో లైవ్-ప్రసారాలు ఇండియా ర్యాంకింగ్ లు భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమం - భూలే భిసే గీత్

న్యూఢిల్లీ, ఆగష్టు 17:న్యూస్‌ఆన్‌ఎయిర్ ర్యాంకింగ్ ల పరంపరలో వివిధ భారతిలో అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాల ర్యాంకింగ్ కూడా చేరాయి. వివిధ భారతి జాతీయ ఛానెల్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన 3 రేడియో షోలు భూలే బిసే గీత్, కుచ్ బాతే కుచ్ గీత్, వివిధ భారతి కి రంగోలి.

న్యూస్‌ఆన్‌ఎయిర్ యాప్‌లో ఆల్ ఇండియా రేడియో లైవ్-స్ట్రీమ్‌లు అత్యంత ప్రాచుర్యం పొందిన భారతదేశంలోని అగ్ర నగరాల తాజా ర్యాంకింగ్స్‌లో పాట్నా స్థానంలో లక్నో జాబితాలో చోటు సంపాదించింది. మొదటిసారిగా టాప్ 10 లో ప్రవేశించింది.

భారతదేశంలోని అగ్రశ్రేణి అల్ ఇండియా రేడియో ప్రసారాల ర్యాంకింగ్‌లలో ప్రధాన మార్పులలో, ఎఫ్ఎం గోల్డ్ ఢిల్లీ 9 నుండి 6 వ ర్యాంక్ వరకు గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది, రెయిన్బో కన్నడ కమాన్బిలు 4 నుండి 7 వ స్థానానికి, ఎఫ్ఎం రెయిన్‌బో ఢిల్లీ 7 నుండి 10 వ స్థానానికి పడిపోయాయి.

ఆల్ ఇండియా రేడియో 240 కంటే ఎక్కువ రేడియో సేవలు ప్రసార భారతి అధికారిక యాప్ అయిన న్యూస్‌ఆన్‌ఎయిర్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతున్నాయి. న్యూస్‌ఆన్‌ఎయిర్ యాప్‌లోని ఈ ఆల్ ఇండియా రేడియో స్ట్రీమ్‌లు భారతదేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా, 85 కి పైగా దేశాలలో మరియు ప్రపంచవ్యాప్తంగా 8000 నగరాల్లో పెద్ద సంఖ్యలో శ్రోతలను కలిగి ఉన్నాయి. ఆల్ ఇండియా రేడియో లైవ్-స్ట్రీమ్‌లు భారతదేశంలోని అగ్ర నగరాలో అత్యంత ప్రాచుర్యం పొందాయి. ఈ ర్యాంకింగ్‌లు జూలై 16 నుండి జూలై 31, 2021 వరకు పక్షం రోజుల డేటా ఆధారంగా నిర్ధారించినవి.

శ్రీవారిని దర్శించుకున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా..

తిరుమల, ఆగష్టు 16:రెండు రోజుల పర్యటన నిమిత్తం ఏపీకి వచ్చిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్పీకర్ ప్రత్యేకంగా స్వాగతం పలికారు ఆలయ పూజారులు, అధికారులు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడిన స్పీకర్ ఓం బిర్లా తిరుమల బాలాజీ కోట్ల హిందూవుల ఆరాధ్యదైవమని అన్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందడం చాలా సంతోషంగా ఉందని..దేశంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఇక కరోనా నుంచి ప్రజలకు త్వరలో విముక్తి కలిగించాలని కూడా స్వామి వారిని కోరుకున్నాని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు దేశంపై మనపై ఉండాలని,దేశం మరింత అభివృద్ధి చేందాలని కోరుకున్నట్లు తెలిపారు. భక్తులకు టిటిడి అన్ని సౌఖర్యాలు సంతృప్తిగా చేయడం ఆనందంగా ఉందని..స్వామి వారి కృపతో దేశం కోసం ఎటువంటి సేవ చేసేందుకైనా తాను సిద్దంగా ఉన్నానని తెలిపారు లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా.

ఉన్నత చదువులకు ప్రభుత్వ ప్రోత్సాహం: మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ , ఆగష్టు 17::ఉన్నత చదువులకు ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తోందని రాష్ట్ర అబ్కారీశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

సోమవారం టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాగ్‌లింగంపల్లిలోని పి.రాజేంద్ర ప్రసాద్ గౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి అమెరికాకు ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళుతున్న ఆయన కుమార్తె రిషితను ఘనంగా సత్కరించారు.రిషితకు మంచి భవిషత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.హర్షవర్ధన్ గౌడ్, హౌస్ ఫేడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, మన్కె దామోదర్‌రెడ్డి, బబ్లూ, సంతోష్ గౌడ్, అంబాల నారాఆయణ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, టీఎన్‌జీఓ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్, ఎ.సత్యనారాయణ, వెంకట్, వెంకటయ్య, సహదేవ్, డాక్టర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు వినూత్న పరిష్కారాలపై దృష్టిపెట్టండి

న్యూఢిల్లీ, ఆగష్టు 17:వాతావరణ సమస్యలు మొదలుకొని వ్యవసాయం, వైద్యం, ఔషధ రంగం వరకు మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు వినూత్నమైన పరిష్కారాల దిశగా విస్తృతమైన పరిశోధనలు జరపాలని శాస్త్రవేత్తలకు ఉపరాష్ట్రపతి శ్రీముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు.

సోమవారం బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్ సైంటిఫిక్ రీసెర్చ్ (జేఎన్‌సీఏఎస్ఆర్)ను ఉపరాష్ట్రపతి సందర్శించారు. అనంతరం విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు, వారి జీవితాలను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు పరిశోధనలు జరగాలన్నారు.

ముఖ్యంగా శాస్త్రీయ సమాజం వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్న ఆయన, బెంగళూరుకు అపారమైన జలవనరులు ఉన్నాయని, వాటిని కాపాడుకోవడం మీద ప్రభుత్వం, ప్రజలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. జె.ఎన్.సి.ఏ.ఎస్.ఆర్. చుట్టుపక్కల ఉన్న నీటి వనరులను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మైకు సూచించారు.

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తూ అద్భుతాలు సృష్టించే దిశగా పనిచేస్తున్న స్టార్టప్స్ ను ప్రోత్సహించడంతోపాటు 300కు పైగా పేటెంట్ (మేధోసంపత్తి) హక్కులను పొందిన జేఎన్‌సీఏఎస్ఆర్ శాస్త్రవేత్తలను ఉపరాష్ట్రపతి అభినందించారు. విస్తృతమైన అంశాలపై పరిశోధనలు చేసే జేఎన్‌సీఏఎస్ఆర్ శాస్త్రవేత్తలు.. సింథటిక్ బయాలజీ, కంప్యూటేషనల్ బయాలజీ, కృత్రిమ మేధ, ఉత్తమమైన సామర్థ్యం గల ఇంజనీరింగ్ సాధనాలు తదితర అంశాల్లో పరిశోధనలపై దృష్టిసారించాలని ఉపరాష్ట్రపతి సూచించారు. దీంతోపాటుగా సమాజంలో వేళ్లూనుకుపోయిన సమస్యలను కూకటివేళ్లతో పెకిలించేందుకు ప్రపంచస్థాయిలో పరిశోధనలు జరగాలన్నారు.

ఏ దేశాభివృద్ధిలోనైనా ఆ దేశంలో జరిగే సాంకేతిక వృద్ధి కీలకమన్న ఉపరాష్ట్రపతి, దేశ జనాభాలో యువత సంఖ్య ఎక్కువగా ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. యువత నైపుణ్యానికి పదునుపెట్టి వారి సామర్థ్యాన్ని శాస్త్ర, సాంకేతిక రంగంలోనూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో బాల్యం నుంచే శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన సంబంధిత అంశాలపై జిజ్ఞాస కలిగేలా ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పరిశోధన సంస్థల సరసన స్థానం దక్కించుకున్న జేఎన్‌సీఏఎస్ఆర్ ను అభినందించిన ఉపరాష్ట్రపతి, భారతదేశంలో సాంకేతిక, పరిశోధల రంగంలో రానున్న మార్పుల్లో ఈ సంస్థ కీలకంగా వ్యవహరిచనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం గతేడాది తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020) ద్వారా విద్యార్థులు సరికొత్త విద్యాభ్యాస పద్ధతులను, వివిధ రకాలైన అంశాలను భిన్నమైన కోణాల్లో తెలుసుకునేందుకు, పరిశోధనలపై ఆసక్తి పెంచుకునేందుకు ప్రోత్సహిస్తుందన్న ఆయన, చిన్నారుల్లో బాల్యం నుంచే నైపుణ్యాభివృద్ధికి బాటలు వేయడం ద్వారా పోటీతత్వం పెరగుతుందని, తద్వారా భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పరిశోధలనకు మార్గం సుగమం అవుతుందన్నారు.

విద్యార్థులు కూడా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కనబడిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఉపరాష్ట్రపతి, శ్రమకు మించిన ప్రత్యామ్నాయం లేదని అందుకే వీలైనంత ఎక్కువగా కష్టపడాలని పేర్కొఉ. ప్రస్తుత పరిస్థితినుంచి మరింత ఉత్తమమైన ఫలితాలు సాధించే దిశగా మన ప్రయత్నాలు సాగాలి అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

అంతర్జాతీయ ఎనీ అవార్డు -2020కి ఎంపికైన భారతరత్న, ప్రముఖ సైంటిస్టు ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావును అభినందించిన ఉపరాష్ట్రపతి, భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా యువ శాస్త్రవేత్తలను ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు ప్రోత్సహిస్తున్నారన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో ఇదే వేదిక నుంచి జె.ఎన్.సి.ఏ.ఎస్.ఆర్. ఇన్నోవేషన్ అండ్ డెవలప్ సెంటర్ కు ఉపరాష్ట్రపతి అంతర్జాలం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ శ్రీ థావర్‌చంద్ గెహ్లోత్, ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ ఎస్.బొమ్మై, జేఎన్‌సీఏఎస్ఆర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ జీయా కులకర్ణి, ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు సహా పలువురు శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ట్రిపుల్ తలాక్ కేసులు..

హైదరాబాద్ , ఆగష్టు 17:దేశంలో ట్రిపుల్ తలాక్ బిల్లుకు రాజ ముద్ర పడినా ముస్లిం మహిళలకు మాత్రం న్యాయం జరగడం లేదు. ముస్లిం మహిళ (వివాహ హక్కుల సంరక్షణ) బిల్లు 2019 నిబంధనల ప్రకారం ముస్లిం మహిళకు ఒకేసారి ట్రిపుల్ తలాక్ చెప్పడం శిక్షార్హమైన నేరం. అలా చెబితే మూడేళ్ల జైలు శిక్ష, దానితోపాటు జరిమానా కూడా ఉండచ్చు. కానీ కొందరు ముస్లిం పురుషులు మాత్రం మారడం లేదు.

ట్రిపుల్ తలాక్ ను నిషేధించినా హైదరాబాద్ నగరంలోని పోలీసు స్టేషన్లలో ట్రిపుల్ తలాక్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టం 2019లోనే ఆమోదం పొందినప్పటికీ 50 మంది ముస్లిమ్ మహిళలు తమ భర్తలు తమకు ట్రిపుల్ తలాఖ్ ఇచ్చారంటూ పోలీసులను ఆశ్రయించారు. కేవలం హైదరాబాద్ లోనే 50 ట్రిపుల్ తలాక్ కేసులు నమోదు అయ్యాయి.

హైదరాబాద్ పోలీసు కమిషనర్ పరిధిలోనే 40, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో 10 కేసులు నమోదైయ్యాయి. ట్రిపుల్ తలాక్ పద్ధతిని నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చినా ఇంకా కొందరు ముస్లిమ్ భర్తలు ట్రిపుల్ తలాఖ్ లు ఇస్తూనే ఉన్నారని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టకు చెందిన ఓ ముస్లిమ్ మహిళ సోమాలియా దేశానికి చెందిన అబ్దీవాలి అహ్మద్ ను 2015లో వివాహం చేసుకున్నారు. పెళ్లి అయిన కొన్ని నెలలకే భర్త అబ్దీ వాలీ భార్యను హైదరాబాద్ లోనే వదిలి అమెరికా వెళ్లి పోయాడు. అనంతరం అమెరికా నుంచి ఫోన్ చేసిన భర్త ట్రిపుల్ తలాక్ అంటూ చెప్పాడు. అనంతరం విడాకుల పత్రాన్ని సైతం వాట్సాప్ లో పంపించాడు. దీంతో బాధిత భార్య పోలీసు కేసు పెట్టారు. ఎల్బీనగర్ లో జరిగిన మరో కేసులో భార్య గృహహింస కేసు పెట్టిందని భర్త ట్రిపుల్ తలాక్ చెప్పాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.

మూడుసార్లు తలాక్ అని ఎస్ఎంఎస్, వాట్సాప్, రాతపూర్వకంగా, నోటి మాటతో లేదా ఇతర ఏ మార్గం, పద్ధతిలో చెప్పినా ఆ చర్య నేరమని బిల్లు చెబుతోంది. తక్షణం మూడుసార్లు తలాక్ చెప్పి భార్యలకు విడాకులిచ్చే ముస్లిం పురుషులకు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా నిబంధనలున్నాయి. ఎవరైనా ముస్లిం పురుషుడు తలాక్ పద్ధతిలో భార్యకు విడాకులిచ్చాడని ఫిర్యాదు వస్తే, వారంట్ లేకుండానే అతణ్ని అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఈ బిల్లు కల్పిస్తోంది. అయితే బాధిత మహిళ లేదా ఆమె రక్త సంబంధీకులు లేదా అత్తింటివారు ఫిర్యాదు చేస్తే మాత్రమే పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బాధిత మహిళ వాంగ్మూలాన్ని కూడా పరిశీలించిన తర్వాతనే జడ్జీలు అవసరం అనుకుంటే నిందితుడికి బెయిలు మంజూరు చేయవచ్చు. విడాకుల అనంతరం తాను, తన పిల్లలు బతకడానికి అవసరమైన భరణం ఇవ్వాలని భర్తను అడిగేందుకు మహిళలకు హక్కు ఉంటుంది.

గాంధీ ఆస్పత్రిలో గ్యాంగ్ రేప్.. పోలీసుల అదుపులో నిందితులు!

హైదరాబాద్ , ఆగష్టు 17:సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో అక్కాచెల్లెళ్లపై అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నిత్యం వేలాది మంది వచ్చే ఆస్పత్రిలో ఇంత ఘోరం జరిగినట్లు వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసులు ప్రధాన నిందితుడు ఉమామహేశ్వర్‌తో పాటు మరో కొంత మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తమకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసినట్లు బాధితురాళ్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఈ నెల 4న సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేరాడు. ఆయనకు సాయంగా భార్యతో పాటు ఆమె చెల్లెలు కూడా వచ్చారు.

అయితే, రోగిని వేరే వార్డుకు మార్చడంతో అది ఎక్కడో తెలియక అక్కాచెల్లెల్లు తికమకపడ్డారు. ఆ సమయంలో ఓపీ సెక్షన్‌లోని కంప్యూటర్ ఆపరేటర్ ఉమామహేశ్వర్ వార్డు చూపిస్తానని వారిని మచ్చిక చేసుకున్నాడు. దాన్ని ఆసరాగా తీసుకున్న ఉమామహేశ్వర్ వారిని ఓ గదిలో బంధించి మత్తుమందు ఇచ్చి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఉమామహేశ్వర్‌తో అతడి స్నేహితులు కూడా తమపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న చిలకలగూడ పోలీసులు మొత్తం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితులను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, బాధితులు ముందుగా మహబూబ్‌నగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. కానీ గాంధీ ఆస్పత్రి పరిధిలోని పీఎస్‌కు వెళ్లాలని సూచించడంతో వారు మళ్లీ హైదరాబాద్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.

బాధితురాలిని తీసుకుని ఆమె బంధువులు సోమవారం మధ్యాహ్నం చిలకలగూడ పీఎస్ కు చేరుకుని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలిని ముందుగా భరోసా కేంద్రానికి పంపించి ఆమె స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఆ తర్వాత వైద్యపరీక్షలకు పంపించారు. ఆమె ఫిర్యాదు మేరకు ఉమామహేశ్వర్‌పై రేప్ కేసు నమోదు చేసి, అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడితో పాటు మరికొంతమంది రేప్ చేసినట్టు బాధితురాలు చెప్పినందున వారిని గుర్తించే ప్రయత్నంలో ఉన్నట్టు తెలిపారు.

ట్రాక్టర్‌పై గ్రామాల్లో పర్యటించిన స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఆగష్టు 17:సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్‌పై గ్రామాలకు వెళ్లి.. ప్రజా సమస్యలపై ఆరా తీశారు.

జిల్లాలోని కోటగిరి మండలంలో ఉదయం ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులను వెంటబెట్టుకొని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ టాక్లి, సోంపూరు గ్రామాలను కలియదిరిగారు.

ఈ సందర్భంగా జనం ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు.. అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపించారు. ప్రభుత్వ అధికారులతో నేరుగా ప్రజల చెంతకు స్పీకర్ రావడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పలువురు వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతుల వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు.

తొలి రోజు 50% విద్యార్థులు హాజరు..

అమరావతి, ఆగష్టు 17:కరోనా సెకండ్ వేవ్ లాక్ డౌన్ అనంతరం నిన్న ఏపీలో పాఠశాలలు ప్రారంభమయిన సంగతి తెలిసిందే. అయితే తొలి రోజు పాఠశాలలకు 50 శాతం మంది విద్యార్థులు హజారయినట్లు తెలుస్తోంది. కరోనా భయం వెంటాడుతుండడంతో తమ పిల్లలను స్కూళ్లకు పంపడానికి తల్లిదండ్రులు వెనుకంజవేస్తున్నారు. దీంతో తొలిరోజు హాజరు తగ్గింది. ఆయా స్కూళ్ల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మాస్కులు ధరించి హాజరయ్యారు. పాఠశాల తరగతి గదులలో భౌతిక దూరం పాటిస్తుండడం వల్ల విద్యార్థులకు సరిపడా రూములు లేక, కొన్ని చోట్ల షిఫ్టుల వారీగా క్లాసులు నిర్వహించినట్టు తెలుస్తోంది. కరోనా భయం పూర్తిగా తొలగిపోకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్ కి పంపించాలంటే జంకుతున్న పరిస్థితి ఏర్పడింది.

పాతబస్తీలో భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పీవీ సింధు

హైదరాబాద్ , ఆగష్టు 17:ఇటీవల టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు మంగళవారం నాడు హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంది. ఈ మేరకు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసింది. ఈ మేరకు ఆలయ ట్రస్టీ ఛైర్మన్ పీవీ సింధుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించినట్లు తెలుస్తోంది.

కాగా ఒలింపిక్స్‌లో పతకం గెలిచినందుకు సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని మోదీతో కలిసి పీవీ సింధు ఐస్‌క్రీమ్ తిన్న సంగతి తెలిసిందే. అంతకుముందు స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఎర్రకోటకు కూడా ఒలింపిక్స్ అథ్లెట్లను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించగా ఈ బృందంలో కూడా పీవీ సింధు ఉన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తి చేసుకుని సోమవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్న ఆమె మంగళవారం ఉదయం భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంది.

ఏపీలో కరోనా ఆంక్షల సమయం పొడిగింపు

అమరావతి, ఆగష్టు 17:ఏపీలో కరోనా కేసుల తాజా పరిస్థితులపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. కోవిడ్, వ్యాక్సినేషన్ తాజా పరిస్థితిపై ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కర్ఫ్యూ ఆంక్షల సడలింపు మరో గంట పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రకారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ కర్ఫ్యూ సడలింపులు ఉండనున్నాయి.

మరోవైపు శ్రావణమాసం సీజన్ నడుస్తుండటంతో ఏపీలో తెల్లవారు జామున పెళ్లిళ్లు ఉంటే ముందస్తుగా అనుమతి తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. పెళ్లిళ్లకు 150 మందికే అనుమతి ఉందని గుర్తు చేశారు. కోవిడ్ ప్రోటోకాల్స్ పాటించేలా అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. కరోనా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవ

కరోనా అత్యవసర ప్యాకేజీ కింద కేరళకు రూ.267.35 కోట్లు

తిరువనంతపురం, ఆగష్టు 17:: కరోనా అత్యవసర ప్రతిస్పందన ప్యాకేజీ 2 కింద కేరళకు రూ.267.35 కోట్ల నిధులు కేటాయించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య రంగంలో మౌళిక సదుపాయాల కోసం ఇది సహాయపడుతుందని చెప్పారు. మెడిసిన్ పూల్ కోసం ప్రతి జిల్లాకు కోటి చొప్పున అదనంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సోమవారం తిరువనంతపురం వెళ్లిన మన్సుఖ్ మాండవియా, సీఎం విజయన్, రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీనా జార్జ్‌తో కలిసి కేరళలో కరోనా పరిస్థితిపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో టెలీ మెడిసన్ సదుపాయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.

కరోనా థర్డ్ వేవ్‌పై ఊహాగానాల నేపథ్యంలో ప్రతి జిల్లా ఆసుపత్రుల్లో పిల్లల ఐసీయూ, పది కిలో లీటర్ల ఆక్సిజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేస్తామని మన్సుఖ్ మాండవియా చెప్పారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ హెడ్ డాక్టర్ సుజీత్ కె సింగ్, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ కేంద్ర ఆరోగ్య మంత్రి వెంట ఉన్నారు.

మోదీ ప్రభుత్వ తీరుతో భవిష్యత్తులో ఉద్యోగాలుండవు: రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ, ఆగష్టు 17: భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపదలో వ్యవసాయం అంతర్భాగమని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ అన్నారు. మూడు రోజుల టూర్‌లో భాగంగా ఆయన కేరళలోని తన సొంత నియోజకవర్గం వాయనాడ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తిరువంబాడిలో మాట్లాడిన ఆయన.. రైతులపైనా, రైతుల్లోని నవకల్పనలు చేసే సామర్థ్యంపైనా తనకు అపారమైన నమ్మకం ఉన్నదని రాహుల్ చెప్పారు.

పంటలు పండించాలంటే తగిన పరిజ్ఞానం, ఉత్సాహం, పట్టుదల అవసరమని, రైతులలో అవి మెండుగా ఉంటాయని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశం కోసం రైతులు ఎంతో ఇచ్చారన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, నూతన వ్యవసాయ చట్టాలు దేశ ఆర్థి వ్యవస్థలోని ఇన్‌ఫార్మల్ స్ట్రక్చర్‌ను బలహనం చేశాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వ మతిలేని చర్యల పరిణమాలు భవిష్యత్తులో భారతదేశం తన పౌరులకు ఉద్యోగాలు కూడా ఇవ్వలేని స్థితికి తీసుకెళ్తాయని వ్యాఖ్యానించారు.

రాజభవనంలో రాక్షసానందం పొందుతున్న తాలిబన్లు..

కాబూల్, ఆగష్టు 17:అఫ్ఘనిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితులను చూసి ప్రపంచం జాలి చూపిస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందేమోనన్న భయంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎవరు ఎటునుంచి వచ్చి కాల్పులు జరుపుతారో? ఎవర్ని ఎత్తుకుపోయి చంపేస్తారో.. ఏ మహిళ కనిపిస్తే ఏం చేస్తారో అని భయాందోళనల మధ్య కాలం వెల్లబుచ్చుతున్నారు. ఇక కాబుల్ నగరాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్న తాలిబన్లు విచ్చలవిడిగా తిరుగుతు రాక్షసానందం పొందుతున్నారు. పార్కులు వెంట తిరుగుతూ హ్యాపీగా ఎంజాయ్ చేస్తున్నారు. నిన్నటి రోజున అధ్యక్షుడి భవనంలోకి ప్రవేశించిన తాలిబన్లు అక్కడ ఫుల్‌గా తినేసి ఎంజాయ్ చేశారు. ఇక ప్రెసిడెంట్ జిమ్ లోకి వెళ్లి ఎదో కొత్త లోకం లోకి వెళ్లినట్లు వెకిలి చేస్టలు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారు. ఒక మరి కొంతమంది నగరంలోని అమ్యూజ్‌మెంట్ పార్క్‌లకు వెళ్లి అక్కడ ట్రాయ్ కార్లలో తిరుగుతూ, చెక్క గుర్రాలపై రౌండ్లు వేస్తూ ఎంజాయ్ చేశారు. దీనికి సంబందించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవలపై ఎన్జీవోలకు అవగాహన

హైదరాబాద్ , ఆగష్టు 17: జలమండలి ఆధ్వర్యంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, ఫీకల్ స్లడ్జ్ సెఫ్టేజ్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఎస్ఎస్ఎం)పై ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ) సహకారంతో సోమవారం ఎన్జీవోలు, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని ఖైరతాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఎండీ దానకిశోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇప్పటికే డయల్ ఏ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనం సేవలకు మంచి స్పందన లభించిందని వివరించారు. 87 నూతన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను ప్రారంభించామని, ఈ నిర్వహణకు సంబంధించి 15 ఎన్జీవోలకు చెందిన దాదాపు 150 మందికి శిక్షణ ఇచ్చామని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల యజమానులకు, కార్మికులకు పలు విషయాలపై అవగాహన కల్పిస్తామని, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల లోడింగ్, డంపింగ్‌లో పాటించాల్సిన నియమాలు, విధి నిర్వహణలో వ్యక్తిగత రక్షణ కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సత్యనారాయణ, డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం ప్రసన్నకుమార్, ఈఎస్‌సీఐ ప్రతినిధి అనితాఅగర్వాల్, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

హైదరాబాద్ , ఆగష్టు 17: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత అన్నారు. సోమవారం కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో వానకాలంలో దోమల వృద్ధి, సీజనల్ వ్యాధులపై ఎంటమాలజీ, ట్రాన్స్‌పోర్టు విభాగం అధికారులతో జడ్సీ మమత సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వానకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై దృష్టిసారించాలని డెంగీ, ఇతర విషజ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. దోమల వృద్ధిని లార్వా దశలోనే అరికట్టాలని కాలనీలు, బస్తీల్లో అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి రసాయనాలను పిచికారీ చేయాలన్నారు. ఐదు సర్కిళ్లలోని ప్రధాన చెరువుల్లో చేపట్టిన గుర్రపుడెక్క తొలగింపు పనులను వేగవంతం చేయాలన్నారు. ఎంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి దోమలు వృద్ధి చెందే అవకాశాలనలు ప్రజలకు వివరించాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెరువుల్లో లార్వాను నియంత్రించేందుకు డ్రోన్ సహాయంతో రసాయనాలను పిచికారీ చేయాలన్నారు. అవసరమైన చోట ఆయిల్‌బాల్స్, గంబూసియా చేపలను వదులుతూ లార్వా దశలోనే దోమలను అంతం చేయాలన్నారు. ఎంటమాలజీ సీనియర్ అసిస్టెంట్ వై.లచ్చిరెడ్డి, సీటీవో గోవర్ధన్ గౌడ్, ఏఎంఓ శ్రీకాంత్ రెడ్డి, ఐదు సర్కిళ్లకు చెందిన ఎంటమాలజీ, ట్రాన్స్‌పోర్టు ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజులు వసూలుకాక.. అప్పులు చెల్లించలేక.. దంపతుల ఆత్మహత్య!

అమరావతి, ఆగష్టు 17:పాఠశాల పెట్టినా.. ఫీజులు వసూలు కాకపోవడం, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినా, కరోనా ప్రభావంతో బడి మూతపడడం.. అప్పులిచ్చిన వారంతా ఒత్తిడి తేవడం వంటి కారణాలతో యువ దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలంలో చోటుచేసుకుంది.

స్థానిక వివరాల ప్రకారం కర్నూలు జిల్లాలోని కోవెలకుంట్లకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కర్నాటి రాధాకృష్ణమూర్తి కుమారుడు సుబ్రహ్మణ్యం (33), కోడలు రోహిణి (27) ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్యాభర్తలిద్దరూ గత నాలుగేళ్లుగా పట్టణంలో లైఫ్ ఎనర్జీ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు మండలం కరివెన సమీపంలో కారులో సుబ్రహ్మణ్యం, రోహిణి విష గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఆత్మహత్యకు ముందు వారిద్దరూ సెల్‌ఫోన్‌లో సెల్ఫీ వీడియో తీసి సామాజిక మాధ్యమంలో అప్‌లోడ్ చేశారు. దీంతో ఈ విషయం విషయం వెలుగు చూసింది.. 'ఈ రోజు నేనూ, నా భార్య చనిపోతున్నాం. అందరూ క్షమించాలి. విద్యార్థుల టీసీలు ఎంఈవో ఆఫీస్ లో కలెక్ట్ చేసుకోండి. మాకు ఫీజులు రాక, అప్పులిచ్చిన వారు ఒత్తిడి చేయడంతో అవమానం భరించలేక ఇలా చేసుకోవాల్సి వస్తోంది" అంటూ సోషల్ మీడియాలో పెట్టిన వీడియో సంచలనం కలిగించింది.

విషయం తెలిసి జనం వారి ఇంటి వద్దకు చేరారు. సుబ్రహ్మణ్యం భార్య రోహిణి స్వగ్రామం ఆత్మకూరు. వారు ఆత్మకూరు నుంచి కోవెలకుంట్లకు వస్తూ మార్గమధ్యలో విష గుళికలు మింగారు. విషయం తెలుసుకున్న బంధువులు స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే భర్త మృతి చెందాడు. రోహిణిని కర్నూలు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. స్కూల్ కోసం సుమారు రూ.2 కోట్ల వరకు అప్పు చేసి ఉంటారని స్థానికులు తెలిపారు. ఇద్దరి మృతితో వారి కుటుంబీకులు రోధించడం అందరినీ కలిచివేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మలేషియా ప్రధానిగా యాసిన్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగష్టు 17:కౌలాలంపూర్: మలేషియా ప్రధానమంత్రి మొయిదీన్ యాసిన్ (ఓనీతిటవవని జజీబబతిని) సోమవారం సాయంత్రం రాజీనామా చేశారు. పార్లమెంట్‌లో మెజార్టీ కోల్పోవడంతో ప్రధానమంత్రి పదవికి యాసిన్ రాజీనామా సమర్పించారు. 18 నెలల కన్నా తక్కువ కాలం పాటు ప్రధానమంత్రిగా మొయిదీన్ యాసిన్ కొనసాగారు. మలేషియా చక్రవర్తిని కలిసి కేబినెట్ రాజీనామా సమర్పించినట్లు మంత్రి జమాలుద్దీన్ ఇన్‌స్టాగ్రామ్‌లో తెలిపారు. కాగా, యునైటెడ్ మలేషియా నేషనల్ ఆర్గనైజేషన్ నుంచి ఇద్దరు మంత్రులు కూడా కేబినెట్‌కు రాజీనామా చేసినట్లుగా తెలుస్తున్నది.

అతి తక్కువ కాలం పాటు ప్రధానిగా కొనసాగిన మొయిదీన్ యాసిన్ నిష్క్రమణ మలేషియాలో కొత్త రకమైన సంక్షోభాన్ని తీసుకురానున్నది. దీనితో పాటు కొవిడ్-19 పరిస్థితి కూడా అక్కడ మరింత ఉద్ధృతంగా మారే అవకాశాలున్నాయి. అత్యున్నత పదవిని పొందడం కోసం ఇప్పటికే ఉప ప్రధానమంత్రి ఇస్మాయిల్ సబ్రీతోపాటు పలువురు నాయకులు పోరాటం ప్రారంభించారు. అయితే, చాలామంది మొయిదీన్ యాసిన్ ప్రభుత్వాన్ని కొనసాగించాలని కోరుకుంటుండటం విశేషం.

మలేసియా ప్రధానిగా 2020 మార్చిలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధికారంపై మొయిదీన్ పట్టు అనిశ్చితంగా ఉన్నది. అయితే కీలక మిత్రుడు మద్దతును ఉపసంహరించుకోవడంతో మొయిదీన్ మెజార్టీ కోల్పోయాడు. తనకు మెజార్టీ లేదని ఆగస్టు 13 న మొహిదీన్ ప్రకటించాడు. సంస్కరణలకు బదులుగా విశ్వాస ఓటులో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన విపక్ష చట్టసభ సభ్యులను కోరారు. కొవిడ్ వ్యాప్తిని బట్టి 2022 జూలై నాటికి ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. అయితే, ప్రతిపక్ష పార్టీలతోపాటు మిత్రపక్షమైన యూఎంఎన్‌ఓ.. మొయిదీన్ ప్రతిపాదనను తిరస్కరించాయి. దాంతో మొహిదీన్ తన రాజీనామాను సమర్పించాల్సి వచ్చింది.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్ , ఆగష్టు 17:మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ టీఆర్ఎస్ పార్టీ నాయకులు బండి సంజయ్ దిష్టి బొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. జాంబాగ్ లోని పలు ప్రాంతాలలో శవయాత్ర నిర్వహించిన అనంతరం మొజాంజాహి చౌరస్తాలో దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పార్టీ శాసనసభ్యుడు, ప్రజా నాయకుడు మైనంపల్లి హనుమం తరావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబద్దార్ అని హెచ్చరించారు.

ఆయన తన నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజాభిమానాన్ని చూరగొన్న నాయకుడన్నారు. మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎస్ ధన్‌రాజ్, సంతోష్ గుప్తా, ఆర్ శంకర్‌లాల్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్, బి రమేష్ గుప్తా, శాంతిదేవి, ప్రియాగుప్తా, జై శంకర్, ప్రేమ్ అగర్వాల్, క్రాంతి, రాజారాం, యాదగిరి, తదితరులు శవయాత్రలో పాల్గొన్నారు

'దళిత బంధు' పథకం దేశానికే ఆదర్శం



హైదరాబాద్ , ఆగష్టు 17: దళిత బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్న సందర్భంగా హుజూరాబాద్ సభకు నేతలు తరలివెళ్లారు.

డివిజన్ నుంచి బయలు దేరిన బస్సును హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులకు దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.

ప్రభుత్వ ఫలాలు పొందిన ప్రజలందరూ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవటం ఖాయమన్నారు. యాకుత్‌పురా నియోజక వర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల టీఆర్ఎస్ నాయకులు బస్సులో హుజూరాబాద్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కావేటి ధర్మరాజు, రఘు, శ్రీధర్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో ముఖ్యమంత్రి బహిరంగ సభకు గోషామహాల్ నియోజకవర్గం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

దళిత బంధు పథకం అద్భుతం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, నాంపల్లి నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు.

దళిత బంధు పథకం ప్రారంభం సందర్భంగా హుజూరాబాద్‌లో సీఎం కేసీఆర్ సభకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు.

కల్లుగీత వృత్తి రక్షణకు, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ , ఆగష్టు 17:తాటి,ఈత చెట్ల పన్నులను రద్దుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర అబ్కారీ, క్రీడల, పర్యాటక, యువజన సర్వీసులు శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కల్లుగీత వృత్తి రక్షణకు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లిలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ గౌడ్ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీలు బూర నర్సయ్య గౌడ్, పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్ యాదవ్, తెలంగాణ శాసనమండలి పూర్వ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు సర్వాయి పాపన్న విగ్రాహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. పాపన్న గౌడ్ పేదోళ్ళ దేవుడని, బహుజనులను కలుపుకొని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. అందులో దళితల అభివృద్ధికి సంక్షేమానికి దళిత బంధును సీఎం కేసీఆర్ ప్రారంభించారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పాపన్న జీవిత చరిత్రను భావితరాలకు తెలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు రమణగౌడ్, రాష్ట్ర ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, బాలగౌని వెంకటేష్, గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ రవి చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్లయ్య నాయక్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బీసీ సంఘాల నాయకులు గణేషా చారి, రవీందర్ తదితరులు

మధుయాష్కీ నివాసంలో కాంగ్రెస్ నేతల ముఖ్య సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 17:తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కర్ణాటక ఇంఛార్జి రణదీప్ సింగ్ సుర్జేవా, తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, దాసోజు శ్రవణ్, హర్కర వేణుగోపాల్ రావు కూడా హాజరయ్యారు.

కాగా బుధవారం నాడు రాయచూరులో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొనడానికి నేతలు హైదరాబాద్ నుంచి వెళుతున్నట్టు సమాచారం. ఇక నేడు హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో సిద్ధరామయ్య, కర్ణాటక పీసీసీ అధ్యక్షులు డీకే శివకుమార్, సూర్జేవాలు బస చేయనున్నారు. బుధవారం ఉదయం నేతలంతా రాయచూరుకు బయలు దేరనున్నారు.

అమెరికాలో నీటికి కటకట

వాషింగ్టన్, ఆగష్టు 17:: అగ్రరాజ్యం అమెరికాలో నీటి కొరత (ంఎవతీతిఇజీ చిజీబివతీ) ఏర్పడింది. కొన్ని రాష్ట్రాలు నీటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. తమ లేక్ మీడ్ జలాశయంలో నీరు అడుగంటి పోయిందని అమెరికా తొలిసారి అంగీకరించింది. ప్రభుత్వం ప్రకారం, ఈ జలాశయంలో 10 అడుగుల వరకు మాత్రమే నీరు ఉన్నది. ఇది కొన్ని రాష్ట్రాలపై నేరుగా ప్రభావం చూపుతున్నది. దాంతో 10 రాష్ట్రాల గవర్నర్లు తమ రాష్ట్రాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, దీని కింద ఆర్థిక సహాయం అందించాలని జో బైడెన్ ప్రభుత్వాన్ని కోరారు.

రిజర్వాయర్‌లో నీటి కొరత కారణంగా అరిజోనా, నవాడా, మెక్సికోకు అందించే నీటిలో కోత విధించే అవకాశాలు ఉన్నాయని యూఎస్ బ్యూరో ఆఫ్ రిక్లమేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం, అరిజోనాలో దాదాపు 18 శాతం, నవాడాలో 7 శాతం, మెక్సికోలో 5 శాతం నీరు తగ్గుదల ఉండనున్నది. నీటి కరువును ఎదుర్కొనేందుకు ఆర్థికంగా సాయం అందించాలని 10 రాష్ట్రాలు అమెరికా ప్రభుత్వానికి నివేదించాయి. చరిత్రలో అతిపెద్ద కరువుగా ప్రెసిడెంట్ బైడెన్‌కు రాసిన లేఖలో గవర్నర్లు అభివర్ణించారు. నీటి కరువు కారణంగా మొత్తం పంటలు నాశనమయ్యాయని వారు తెలిపారు. ఫలితంగా అనేక ఇతర సమస్యలు కూడా తలెత్తవచ్చునని వారు బైడెన్‌కు విన్నవించారు.

దేశంలోని పశ్చిమ ప్రాంతంలో దాదాపు 63 శాతం నీటి కొరత ఉన్నట్లు యూఎస్ డ్రాట్ మానిటర్ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం, పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న ఈ రాష్ట్రాల్లో దాదాపు ఆరు కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. 1930 లో నిర్మించిన అతిపెద్ద రిజర్వాయర్ అయిన మీడ్ సరస్సు.. అమెరికాలోని నవాడా-అరిజోనా సరిహద్దులో ఉన్నది.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి

హైదరాబాద్ , ఆగష్టు 17: సికింద్రాబాద్ నియోజకవర్గంలో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల రోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం కొత్తగా సమకూర్చిన 11 చెత్త తరలింపు వాహనాలను సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడం వల్ల నాలా పరీవాహక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ రవీందర్, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షం.. నిలిచిన బొగ్గు ఉత్పత్తి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 17:: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నది. వర్షం వల్ల ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గడిచిన 24 గంటలుగా ఎడతెరిపి లేని ముసురు కురుస్తున్నది. కిన్నెరసాని, తాలిపేరు, సింగభూపాలం, మూకమామిడి, పెద్దవాగు ప్రాజెక్టులకు వరద పోటెత్తుతున్నది. జిల్లాలో సగటున 32.5మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తగూడెం మండలంలో అత్యధికంగా 68.2 మి.మీ వర్షం కురిసింది. వర్షం కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

రెండో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై భారత్ విజయం.. 1-0 ఆధిక్యం

లండన్, ఆగష్టు 17:: లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌ను టీం ఇండియా మట్టి కరిపించింది. ఐదో రోజు సోమవారం 272 పరుగుల విజయ లక్ష్యంతో సెకండ్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్‌ను టీం ఇండియా టెయిలెండర్లు 120 పరుగులకే ఆలౌట్ చేసి, చిరస్మరణ విజయం సాధించారు. ఇంగ్లండ్‌కు చెందిన 6 వికెట్లు మహ్మద్ సిరాజ్ ఖాతాలో చేరిపోయాయి. దీంతో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో టీం ఇండియా 1-0 ఆధిక్యం సాధించింది. క్రికెట్ మక్కా మైదానంగా పేరొందిన లార్డ్స్ మైదానంలో 89 ఏండ్లలో టీం ఇండియాకు మూడో విజయం. ఈ మైదానంలో టీం ఇండియా 19 టెస్టులు ఆడింది. ట్రెంట్ బ్రిడ్జిలో జరుగాల్సిన తొలి టెస్ట్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే.

కీలక అనుమానితులను విచారించిన సీబీఐ

అమరావతి, ఆగష్టు 17:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ కొనసాగుతున్నది. దాదాపు రెండున్నర నెలలుగా అధికారులు ఈ కేసును విచారిస్తున్నారు. ఇప్పటికే పలువురు అనుమానితులను విచారించి కీలక ఆధారాలు సేకరించారు. ఇవాళ పులివెందుల ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వైఎస్ మనోహర్ రెడ్డిని సీబీఐ విచారించింది. ఎంపీ అవినాష్ రెడ్డికి మనోహర్ రెడ్డి స్వయానా చిన్నాన్న. ప్రస్తుతం పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మనోహర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఈయనతోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సైతం అధికారులు విచారించారు. విచారణ ముగియగానే ఆయన అతిథి గృహం నుంచి బయటకు వెళ్లిపోయినట్లు తెలిసింది. వైఎస్ వివేకా హత్య కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి కీలక అనుమానితుడిగా ఉన్నారు. ఈ కేసు విచారణ చివరి దశకు వచ్చింది. త్వరలోనే నిందితులను అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

మన పథకాలు పక్క రాష్ట్రాలకు ఆదర్శం: పద్మా దేవేందర్ రెడ్డి

వీణవంక, ఆగష్టు 17:: గత ప్రభుత్వాల నిర్లక్ష్య పాలన మూలంగా చెరువులన్నీ నాశనమయ్యాయని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ తెలంగాణను ఆకుపచ్చగా తీర్చిదిద్దుతున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె వీణవంక మండలం కనపర్తి, రెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల మూలంగా నేడు చెరువులన్నీ బాగున్నాయి. చెరువుల కింద పంటలు బాగున్నాయి. బోరువేసే విధానానికి స్వస్తి చెప్పే పరిస్థితి వఒకప్పుడు వ్యవసాయం దండగ అనే స్థితి నుంచి నేడు పండుగ అనే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయి. తమను విమర్శించే గత ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయలేదని పద్మా దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. మన పథకాలు ఇప్పుడు పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతున్నాయని, రైతుబంధు పథకంతో రైతులంతా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించేవారు రైతు బంధు తీసుకోవడం లేదా అని ఆమె విమర్శించారు. ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడింది కేసీఆర్ కాదా? అని ఆమె గుర్తు చేశారు. పేదవాళ్ల కష్టం ఎక్కడ ఉంటే అక్కడ కేసీఆర్ పథకం ఉంటుంది అని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడుపుతున్న సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు ఉన్నారని పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దళిత బంధు పథకం తీసుకొచ్చిన సీఎం కేసీఆర్ కు పద్మా దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

భారీ వర్షం వల్ల ఆగిన బొగ్గు ఉత్పత్తి..

భద్రాద్రి కొత్తగూడెం,ఆగష్టు 17 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీంతో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. జిల్లాలో గడిచిన 24 గంటలుగా ఎడతెరిపి లేని ముసురు కురుస్తున్నది. కిన్నెరసాని, తాలిపేరు, సింగభూపాలం, మూకమామిడి, పెద్దవాగు ప్రాజెక్టులకు వరద పోటెత్తుతున్నది. జిల్లాలో సగటున 32.5మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తగూడెం మండలంలో అత్యధికంగా 68.2 మి.మీ వర్షం కురిసింది. వర్షం కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఆఫ్ఘన్ నుంచి బలగాల ఉపసంహరణను సమర్థించుకున్న బైడెన్

అమెరికా,ఆగష్టు 17:ఆఫ్ఘనిస్థాన్ ను తాలిబాన్లు తమ గుప్పిట్లో తీసుకోవడానికి కారణం అమెరికానేనంటూ ప్రపంచం దేశాలు విమర్శలు చేయడంపై ఆ దేశ అధ్యక్షుడు జోబైడెన్ ఘాటుగా స్పందించారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా దళాల ఉపసంహరణనను ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. తమ పని ఆఫ్ఘనిస్థాన్ జాతి నిర్మాణం ఏ మాత్రం కాదని తేల్చి చెప్పారు. ఇది తాము ఎప్పటికైనా చేయాల్సిన పనే అని.. కానీ కాస్త ముందుగా చేశామని వివరించారు. 20 ఏళ్లుగా అమెరికా దళాలు అఫ్ఘాన్‌లో ఉంటున్నాయని.. వారి వెనక్కు రప్పించడానికి ప్రత్యేకంగా సరైన సమయం అంటూ ఏదీ లేదని జోబైడెన్ చెప్పుకొచ్చారు. బలగాలను ఎప్పుడు ఉపసంహరించుకున్నా ఇవే పరిస్థితులు ఉండేవని.. ఇప్పటికే ఆఫ్ఘాన్ ప్రజల కోసం తమ సైనికులు ఎంతగానో చేశారని తెలిపారు.

ఆఫ్ఘాన్ రాజకీయ నాయకులే దేశాన్ని విడిచిపెట్టి పారిపోయారని తెలిపిన జోబైడెన్..తమది కాని యుద్ధంలో అమెరికా బలగాలు చనిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆఫ్ఘనిస్థాన్ కోసం ఇప్పటికే అమెరికా ట్రిలియన్ డాలర్లు ఖర్చుపెట్టిందని గుర్తు చేశారు. ఆఫ్ఘాన్ బాగుకోసం అవసరమైన అన్ని పనులు చేసిందని తెలిపారు. కానీ తమ భవిష్యత్తు కోసం పోరాడగలిగే విశ్వాసాన్ని అందించలేకపోయామని చెప్పారు. తాలిబాన్లతో పౌర యుద్ధానికి సిద్ధం కావడంలో ఘనీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

గత జూన్‌లో ఘనీతో తాను ఫోన్‌లో మాట్లాడానని.. తాము బలగాలను ఉపసంహరించుకుంటున్నందున పౌర యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సూచించినట్టుగా చెప్పారు. అలాగే అవినీతికి నిర్మూలించి.. రాజకీయ నేతలను ఏకం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పినట్టుగా గుర్తు చేశారు. కానీ అవేవీ ఘనీ చేయలేక.. చివరికి చేతులెత్తేశారని జోబైడెన్ ఆరోపించారు. ఆఫ్ఘనిస్థాన్‌పై తాము నిధులు ఖర్చుపెడుతూనే ఉండాలని.. తమ ప్రత్యర్థులైన చైనా, రష్యాలు కోరుకుంటాయని పేర్కొన్నారు. తమ ఆర్థిక వ్యవస్థ బలహీనం కావాలనే వారు కోరుకుంటారని బైడెన్ ఆరోపించారు. ఆఫ్ఘాన్ ప్రజలకు అమెరికా మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రాంతీయ దౌత్యం కోసం ఆఫ్ఘన్ హక్కుల కోసం పాటుపడుతుందన్నారు. ప్రస్తుతం ఆఫ్ఘాన్‌లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆఫ్ఘనిస్తాన్: ఒకే విమానంలో 640 మంది..

ఆఫ్ఘనిస్థాన్ ,ఆగష్టు 17:ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు ఆక్రమించడంతో అక్కడి ప్రజలు ప్రాణ భయంతో కాబూల్ విమానాశ్రయానికి పరుగులు తీశారు. తాలిబన్ల నుంచి తప్పించుకునేందుకు అక్కడ కనిపించిన ప్రతి విమానంలోకి ఎక్కారు. విమానాలు కాస్తా.. బస్సుల్ని తలపించాయి. ఆఖరికి విమానం రన్‌వేపై ల్యాండవుతుండగానే వందలాది మంది విమానంలోకి ఎక్కారు. వెళ్లలేనివాళ్లు... విమానం టైర్లను పట్టుకొని కూర్చున్నారు. అలా విమానం పైకి ఎగరగానే ముగ్గురు కిందపడి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ విచారకర సంఘటన జరిగిన ఆ విమానంలో ఎంతమంది ఎక్కారో తెలుసా..? ఏకంగా ఆ విమానంలో 640 మంది ఆఫ్ఘన్లు ఎక్కారు.

అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సి-17 కార్గో విమానం. విమానంలో కిక్కిరిసి కూర్చున్న జనం ఫొటో ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిపై అమెరికా రక్షణ అధికారులు మాట్లాడుతూ.. 'అంతమందిని తీసుకెళ్లే ఉద్దేశం మాకు లేదు. అయినా ఆఫ్ఘనిస్తాన్‌లో నెలకొన్న భయానక పరిస్థితుల నేపథ్యంలో విమానంలోకి ఎక్కిన ఎవరినీ కిందకు దించలేదు. ఆ 640 మందిని ఖాతార్‌లో సురక్షితంగా దించాము' అని అన్నారు.

ఆగస్టు 21 న ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

హైదరాబాద్ , ఆగష్టు 17:తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ -2021 ఆగస్టు 21 న జరగనుంది. క్లాస్ ఎఎ అడ్మిషన్ల ప్రవేశ పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదేవిధంగా ఎఎఎ నుండి చీ వ తరగతి వరకు ప్రవేశాలకు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల పరీక్ష నిర్వహణ. ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు https://telanganams.cgg.gov.in/ వెబ్‌సైట్ నుండి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ మంగళవారం తెలిపింది. కోవిడ్-19 మహమ్మారిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పరీక్ష సమయంలో ఫేస్ మాస్క్ ధరించడం, భౌతిక దూరాన్ని పాటించాలని అధికారులు పేర్కొన్నారు.

దళితబంధు లబ్ధిదారులతో కలెక్టర్ కర్ణన్ భేటి

కరీంనగర్ ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): దళిత బంధు లబ్ధిదారులు తమ అనుభవం, వృత్తి నైపుణ్యత ఆధారంగా సంవత్సరం లోపు రెట్టింపు ఆదాయం వచ్చేయూనిట్లను ఎంపిక చేసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దళిత బంధు పథకం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్థిక సహాయం పొందిన హుజరాబాద్ నియోజకవర్గం లోని 15 మంది లబ్ధిదారులకు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం క్రింద యూనిట్ల ఎంపికకు ఎలాంటి తొందర అవసరం లేదని, వారం రోజులు సమయం ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

లబ్ధిదారులు బ్యాంకులలో జీరో అక్కౌంట్ ఉన్న వారు కొత్తగా దళిత బంధు అక్కౌంట్ ను ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. దళితబంధు క్రింద యూనిట్ స్థాపించుకొవడానికి కుటుంబ సభ్యులతో చర్చించి ఆలోచించుకొని మంచి ఆదాయం వచ్చే యూనిట్లను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులు యూనిట్ల ఎంపికకు జిల్లా అధికారులతో పూర్తి అవగాహన పెంపొందిస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్ల నిర్వాహణకు 10 ? 15 రోజులు పూర్తి స్థాయిలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉచితంగా వృత్తి నైపుణ్యత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించుటకు తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సమకూర్చే మంచి యూనిట్లను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అవగాహన సమావేశానికి హాజరైన 15 మంది లబ్ధిదారులలో కొందరూ పాడి గేదెలు (డైయిరీ యూనిట్లు), గూడ్స్ ట్రేలర్, ట్రాక్టర్ ట్రేలర్, ఏర్టిగా కారు, సూపర్ బజార్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, లేడీస్ ఎంపోరియం యూనిట్ లు ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. వాహనాలు ఎంపిక చేసుకున్న వారికి బుధవారం లర్నింగ్ లైసెన్సు జారీ చేయాలని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.

డైయిరీ యూనిట్లను ఎంచుకున్న లబ్ధిదారులకు డైయిరీ నిర్వాహణ పై అవగాహన పెంపొందించుటకు కరీంనగర్ డైయిరీ కి లబ్ధిదారులను తీసుకువెళ్లి పాడి గేదెల రకాలు. డైయిరీ నిర్వాహణ, దాన, పాలు తీయడం, ఎలా మార్కెటింగ్ చేయాలనే విషయాల పై పూర్తి అవగాహన పెంపొందించాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారిని ఆదేశించారు. డైయిరీ యూనిట్లు ఎంపిక చేసుకున్న వారికి 5 పాడి గేదెలు, షెడ్డు నిర్మాణం, ఇన్సూరెన్సు, ఒక సంవత్సరం దానకు అయ్యే మొత్తం ఖర్చుకు ప్రణాళికలు తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. అలాగే మెడికల్ షాపు యూనిట్ ఎన్నుకున్న వారికి ఫార్మసిస్ట్ సర్టిఫికేట్ లైసెన్సు ఇప్పించాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ ను ఆదేశించారు. విత్తనాలు, ఎరువుల షాపు యూనిట్లను ఎంచుకున్న వారికి అవసరమైన లైసెన్సును ఇప్పించాలని వ్యవసాయాధికారిని ఆదేశించారు. కిరాణం షాపులు, టెంట్ హౌజ్ యూనిట్లు ఎంపిక చేసుకుంటే అనుకున్న స్థాయిలో ఆదాయం వచ్చే అవకాశాలు తక్కువని, ప్రతి గ్రామంలో ఎక్కువ కిరాణం, టెంట్ హౌజ్ షాపులు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమాధికారి నేతనియల్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా.నరేందర్, ఎల్.డి.ఎం. లక్ష్మణ్, ఆర్సెటీ మేనేజర్ దత్తాత్రేయ, నాబార్డు ఏజియం అనంత్, 15 మంది దళిత బంధు లబ్ధిదారులు , తదితరులు పాల్గొన్నారు.

కాబూల్‌లో చిక్కుకున్న 36 మంది కేరళవాసులు

కాబూల్, ఆగష్టు 17:ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్‌లో 36 మంది కేరళవాసులు (ఐవతీజీశ్రీజీ) చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారందర్నీ సురక్షితంగా భారత్‌కు తీసుకురావాలని కేరళ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేరళ రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ సంస్థకు .. కాబూల్ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని, ఆ నగరంలో 36 మంది కేరళీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోందని విజయన్ ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగశాఖకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఓ లేఖను కూడా సమర్పించింది. నార్కా సంస్థ తమ వద్ద ఉన్న సమాచారాన్ని కేంద్రానికి చేరవేసింది. మరోవైపు ఇవాళ ఉదయం భారత వైమానిక దళానికి చెందిన విమానం ఒకటి కాబూల్ నుంచి సుమారు 120 మంది భారతీయ ఎంబసీ సిబ్బందిని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ విమానం జామ్‌నగర్‌లో ల్యాండ్ అయ్యింది. కాసేపటి క్రితం మరో విమానంలో ఢిల్లీలో ల్యాండ్ అయినట్లు తెలుస్తోంది.

కామారెడ్డిలో తల్లి గొంతు కోసిన కుమారుడు

నిజామాబాద్, ఆగష్టు 17:కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో దారుణం జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో కుమారుడు, తమ్ముడు కలిసి మహిళ గొంతు కోసి హతమార్చేందుకు యత్నించారు. మద్నూర్‌కు చెందిన లక్ష్మికి ఆమె కుమారుడు రవికి మధ్య కొంతకాలం కుటుంబ కలహాలున్నాయి. ఈ క్రమంలో రవి ఇవాళ తన మేనమామ ప్రవీణ్‌తో కలిసి లక్ష్మి గొంతు కోశాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలోనే అనాథల కోసం అత్యున్నత విధానం : మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్ , ఆగష్టు 17:తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు, సంరక్షకులు లేని పిల్లలకు(అనాథలకు) ప్రభుత్వమే అన్ని తానై బాధ్యత చేపట్టేందుకు వీలుగా దేశంలోనే అత్యుత్తమైన విధానం తీసుకురానున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ నిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు. దీనికోసం అంగన్వాడీలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు రాష్ట్రంలోని అనాథల సమగ్ర సమాచారం సేకరించి, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా, అందరికీ ప్రభుత్వం అందించే ఫలాలు చేరేలా పనిచేయాలని అన్నారు. మంగళవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ లో అనాథలు, కోవిడ్ వల్ల అనాథలుగా మారిన పిల్లలకు సంబంధించి మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులందరితో మంత్రి రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో అందరి సంక్షేమం, బాగు గురించి సీఎం కేసీఆర్ ఆలోచిస్తారన్నారు. కరోనా అనేక కుటుంబాలను విచ్ఛిన్నం చేసింది. అనాథలు అయిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మనకు పిల్లలు ఉంటే వారి భవిష్యత్ కోసం ఎలా ఆలోచిస్తామో, రాష్ట్ర ప్రభుత్వం కూడా అనాథల గురించి ఆలాగే ఆలోచించి వారి బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించిందన్నారు.

తల్లి, బిడ్డల సంరక్షణకు అంగన్వాడీల సేవలు ఇంకా పెరగాలని మంత్రి అన్నారు. అనాథలకు సంబంధించి సంపూర్ణ సమాచారం సేకరించాలన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చే అనాథల నూతన విధానంలో మన పని వల్ల తెలంగాణను చూసి భారతదేశం అనుసరించే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ కమిషనర్, ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, యూనిసెఫ్ ప్రతినిధి మురళి, ఎస్సీపీసీఆర్ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

JSW PAINTS

జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ సుందర్ భారత్ ఇనీషియేటివ్ క్రింద ఇండియన్ ఒలింపిక్ క్రీడాకారులు అందరికి హోమ్ పెయింటింగ్

హైదరాబాద్ , ఆగష్టు 17:జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్, భారతదేశపు పర్యావరణ మైత్రి కలిగిన పెయింట్స్ కంపెనీ మరియు యు.ఎన్ డాలర్స్ 13 బిలియన్స్ జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ లో ఒక భాగం, ప్రతి ఇండియన్ ఒలింపిక్ క్రీడాకారునికి సుందర్ భారత్ అని పిలిచే ఒక ఒలింపిక్ ఇనీషియేటివ్ ను ప్రకటించింది. సుందర్ భారత్ ఇనీషియేటివ్ ప్రకారం, ఏ స్పోర్ట్స్ విభాగానికి చెందినవారైనా మరియు 1947 నుంచి ఒలింపిక్ గేమ్స్ లో ఇండియా తరపున ప్రాతినిధ్యం వహించి పాల్గొని ఉంటే, అలాంటి ప్రతి ఒక్కరి ఇంటికి జె.ఎస్.డబ్ల్యు ద్వారా ఉచిత పెయింటింగ్ ఆఫర్ చేయబడుతున్నది. ఈ కంపెనీ ద్వారా ఇండియన్ ఒలింపిక్ క్రీడాకారులు లేదా వారి కుటుంబానికి, ఈ ఇనీషియేటివ్ క్రింద 1808 వాటర్ బేస్ కలర్స్ మొత్తం పోర్ట్ ఫోలియో ఆఫర్ చేయుట జరుగుతున్నది. జె.ఎస్.డబ్ల్యు ఈ వాగ్దానం పద్ధతిని ఇబ్బందిలేని విధంగా రూపొందించింది. ఈ ఆఫర్ ను అందుకొనుటకు, యోగ్యత కలిగిన క్రీడాకారుడు జె.ఎస్.డబ్ల్యు క్యమ నసర్ కేర్ నంబరు 1800- 121-5797 పై కాల్ చేయవలసి ఉంటుంది. అప్పుడు ఒక జె.ఎస్.డబ్ల్యు బడ్డీ వారితో సంప్రదించి, ఈ విశిష్టమైన వాగ్దానాన్ని నిర్వహించుట జరుగుతుంది. శ్రీ పార్థ జిందల్, మేనేజింగ్ డైరెక్టర్, జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ వివరించి ప్రకారం, "జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ లోమేము ఎల్లప్పుడు మా వినియోగదారులకు అర్థవంతమైన విలువలు అందించుటపై విశ్వాసం కలిగి ఉంటాము మరియు మా భాగస్వాములతో బలమైన బంధాలు కలిగి ఉంటాం. మేము దీనిని సాధించుటకు, మా అమూల్యమైన వినియోగదారల జీవితాన్ని అందంగా మార్చేందుకు, మేము వేలాది కార్యక్రమాల సమావేశంతో రూపొందిన జె.ఎస్. డబ్ల్యు అనుభవం పై ఆధారపడి ఉంటాము. అలాంటి ఒక కార్యక్రమమే జె.ఎస్. డబ్ల్యు అందించే ఈ సుందర్ భారత్ ఇనీషియేటివ్. ఈ ఇనీషియేటివ్ ద్వారా, మన దేశంలోని స్పోర్టింగ్ పర్యావరాణాన్ని ఆనందంగా మార్చేందుకు, 1947 నుంచి ఇండియాకు ప్రాతినిధ్యం వహించి, మనల్ని సగర్వంగా మార్చిన మన క్రీడాకారుల గృహాలను మరియు జీవితాలను ఉజ్వలంగా మార్చేలా మా మొత్తం పోర్ట్ పోలియోలోని 1808 వాటర్-బేస్డ్ కలర్స్ ఉచితంగా అందిస్తున్నాము. ఒలింపిక్స్ లో ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడా కారుల గృహాలకు పెయింట్ చేయుట జె.ఎస్. డబ్ల్యు పెయింట్స్ కు ఒక గౌరవ అనుభూతి"

అభివృద్ధిపనులను పరుగులు పెట్టిస్తా : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 17: కరోనా కారణంగా వెనుక పడిపోయిన అభివృద్ధి పనులను త్వరలో పరుగులు పెట్టించి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి ఫతుల్లాగూడ సర్వేనెం. 58, హనుమాన్‌నగర్, శ్రీనివాసకాలనీ, బండ్లగూడ రామాలయం వద్ద రూ. 97.90 లక్షలతో నూతనంగా చేపట్టనున్న యూజీడీ పైపులైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీ ఫేజ్-1లో రూ. 12.60 లక్షలతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పైపులైన్ ఏర్పాటు పనులకు స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా పది శాతం పనులు చేయలేకపోయామని తెలిపారు.

వేములవాడలోని లాడ్జిలపై ప్రత్యేక నిఘా

-రికార్డులు సరిగా లేకుంటే కఠిన చర్యలు-ఇన్స్పెక్టర్ వెంకటేష్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం లో శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం ఉండటం వల్ల లాడ్జి లు అధికంగా ఉన్నందున ఇట్టి లాడ్జి ల పై ప్రత్యేక నిఘా ఉంచాం అని ఇన్స్పెక్టర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం పలు లాడ్జి లలో తనిఖీ లు నిర్వహించడం జరిగింది అని, రికార్డ్ లు సరిగా లేకుంటే చర్యలు తప్పవు అని, ప్రతీ లాడ్జి లో సీసీ కెమెరా లు విధిగా అమర్చాలి అని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుటకు లాడ్జి ఓనర్ లు అందులో పని చేసే వారు సహకరించిన చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవు అని, లాడ్జి లో గదులు ఇచ్చే ముందు వారి పూర్తి వివరాలు మరియు అడ్రెస్స్ ప్రూఫ్ తప్పకుండ తీసుకోవాలని ఎవరి మీదనైనా అనుమానం ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు.

తాడు అట తో ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 17:(నేటినిజం ప్రతినిధి): తాడు ఆటతో ప్రజల ను లాటరీ విధానం లో ఆడుచు ప్రజల వద్ద డబ్బులు దోచుకుంటున్న వరంగల్ కి చెందిన రాయపురం సురేందర్ అనే వ్యక్తి తాడుతో అట ఆడితే డబ్బులు గెలుచుకోవచ్చు అంటూ లాటరీ విధానం లాగా ఆడుచు దేవస్థానం కి వచ్చే భక్తుల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్న సమాచారం మేరకు అతని మీద కేసు నమోదు చేయనైనది అని పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజల ను మభ్యపెడుతూ వారి ఆశను అవకాశం గా తీసుకొని వారిని అమాయకులు గా చేసి వారి వద్దనుండి డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com